క్లుప్తంగా

కోదాడ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కేటీఆర్‌కు వినతి



మంత్రి కేటీఆర్‌తో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడ : కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను మంగళవారం హైదరాబాద్‌లో కలిసి విజ్ఞప్తి చేసినట్లు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ పెద్దచెరువు ట్యాంక్‌బండ్ అభివృద్ధి పనులు మధ్యలో నిలిచిపోయినందున వాటిని పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. మిషన్ భగీరథ పనులతో పాడైన అంతర్గత రహదారుల మరమ్మతులకు, నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురంనకు చెందిన పలువురు సోమవారం రాత్రి హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కె.వెంకటరెడ్డి, కె.గురవయ్య, డి.శ్రీనివాస్ గౌడ్, బి.వెంకటేశ్వర్లు, పి.లింగయ్య, కె.మట్టపల్లి తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినికి సన్మానం



విద్యార్థిని సన్మానిస్తున్న రిటైర్డు ఉద్యోగులు, శ్రీ అన్నమయ్య భజన మండలి సభ్యులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన కొండా బాలకృష్ణ సుజాతల కూతురు కొండా సంధ్య కోదాడ అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదివి కళాశాల టాపర్‌గా నిలిచింది. దీంతో గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా కాలేజీ యాజమాన్యం ఆమెకు గోల్డ్ మెడల్ అందజేసి సత్కరించారు. మంగళవారం పట్టణంలో ఆమెను రిటైర్డు ఉద్యోగులు, శ్రీ అన్నమయ్య భ జన మండలి వారు సన్మానించి అభినందనలు తెలిపారు.

వెంకటనరసయ్యచారి మృతి తీరని లోటు



వెంకటనరసయ్యచారి మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన విశ్వబ్రాహ్మణ నిత్యాన్నదానసత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు రుద్రోజు వెంకటనరసయ్యచారి మృతి రెండు తెలుగు రాష్ట్రాల విశ్వబ్రాహ్మణులకు తీరని లోటని అన్నదాన సత్రం అధ్యక్షుడు ఉద్దోజు సూర్యనారాయణాచారి అన్నారు. మంగళవారం స్థానికంగా వెంకటనరసయ్యచారి మృతదేహం వద్ద తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాలకు చెందిన విశ్వబ్రాహ్మణులు నివాళులర్పించారు. కాగా వెంకటనరసయ్యాచారి అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతిచెందారు. ఆయన అంత్యక్రియలు స్థానికంగా నిర్వహించారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



కోదాడలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కోదాడ : రైతులకు మూడు గంటల విద్యుత్ ఇస్తే సరిపోతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రైతులను అవమానపరిచినట్లేనని, ఆయన వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం కోదాడ రంగా థియేటర్ చౌరస్తా వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చందు నాగేశ్వరరావు, వెంపటి మధు, కోట మధు, కల్లూరి పద్మజ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

కోదాడఅర్బన్ : కోదాడలో బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, సాతులూరి హనుమంతరావు, పురుషోత్తం, రవికుమార్, కళ్యాణ్, భాగ్యలక్ష్మి, వినయ్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీలు



హుజూర్‌నగర్‌రూరల్ : లింగగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది



చిలుకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది

హుజూర్‌నగర్‌రూరల్ : దేశ జనాభాను అరికట్టడంలో ఆరోగ్య శాఖ కృషి చేస్తుందని ఆరోగ్య విస్తరణ అధికారి గజకంటి ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లింగగిరిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది శ్రీనివాస్, విజయలక్ష్మి, అలివేలుమంగ, విజయ, వరలక్ష్మి, లలిత, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ తీశారు. అనంతరం డాక్టర్ నవ్య మాట్లాడుతూ చిన్న కుటుంబంతో అనేక లాభాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు సుశీల, రాజేందర్, సీహెచ్ఓ వినోద్, సూపర్‌వైజర్ సావిత్రి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ సేవా పురస్కారాలు ప్రదానం



నడిగూడెం : జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న అన్నపూర్ణ



హుజూర్‌నగర్ : పురస్కారం అందుకుంటున్న యరగాని హైమావతి

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఆరోగ్య ఉప కేంద్రం -1లో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్త యరగాని హైమావతి జిల్లా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కర్పూరపు హర్షవర్ధన్, డీఐఓ డాక్టర్ వెంకటరమణ, ఎంసీహెచ్ఓ డాక్టర్ నాజియాల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఆమెను మండల వైద్యాధికారి డాక్టర్ సన, సూపర్‌వైజర్లు పద్మ, నూర్జహాన్ బేగం, ప్రభాకర్, రామకృష్ణ, శ్రీనివాస్, సిబ్బంది అభినందించారు.

జిల్లా ఉత్తమ ఆశా కార్యకర్తగా అన్నపూర్ణ

నడిగూడెం : మండల పరిధిలోని రామాపురంనకు చెందిన ఆశా కార్యకర్త పప్పుల అన్నపూర్ణ మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా స్థాయి ఉత్తమ ఆశా కార్యకర్తగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.హర్షవర్ధన్ చేతుల మీదుగా అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా అన్నపూర్ణను త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి లక్ష్మీప్రసన్న, వైద్య సిబ్బంది అభినందించారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

హుజూర్‌నగర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు, తర్వాత ఇచ్చిన హామీల వైఫల్యాలను ఎండగట్టాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కడపు మహేష్ గౌడ్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఎంపీ కాంప్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ డోర్ టు డోర్ క్యాంపైన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రతిగ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులు విత్ ఐవైసీ యాప్ ద్వారా చేయవలసిన సర్వే గురించి వివరించారు. హుజూర్‌నగర్, కోదాడ కోఆర్డినేటర్ బట్టు శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి వై.వీరబాబు, నాయకులు బాలకృష్ణ, రాము, కృష్ణ, రాంబాబు, శ్రీకాంత్, శ్యామ్, నాగులు మీరా, సురేందర్, వీరకృష్ణ, ఉపేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన గీత కార్మికులకు లైసెన్స్‌లు



కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్ఎన్ ప్రసాద్, ఎక్సైజ్ ఎస్ఐ, గీత కార్మికులు

మేళ్లచెరువు : అర్హులైన గీత కార్మికులకు లైసెన్స్‌లు ఇప్పిస్తానని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక సంఘం అధ్యక్షుడు, న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం మండలంలోని వెల్లటూరు గ్రామం పరిధిలో గీత కార్మికులకు కొత్త లైసెన్స్‌లు ఇప్పించేందుకు టాపింగ్ టెస్టు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 110 మందికి గీత కార్మికులకు టాపింగ్ టెస్టు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ వెంకన్న, దాసు రామయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, శ్రీను, వీరాంజీ, కొండలు సిబ్బంది నాగన్న, సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజన కార్మికుల ఆందోళన



కోదాడఅర్బన్ : నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు, సీఐటీయూ నాయకులు

కోదాడఅర్బన్ : మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం రూ. 25వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఎం.ముత్యాలు కోరారు. కోదాడలో మధ్యాహ్న భోజన కార్మికులు చేపడుతున్న టోకెన్ సమ్మెలో భాగంగా మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి, రాజీవ్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు దాసరి శ్రీనివాస్, తిరుపతమ్మ, అన్నపూర్ణమ్మ, కుసుమకుమారి, వీరభద్ర, షేక్ రురైనిస, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలి

హుజూర్‌నగర్ : మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెలో భాగంగా మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఎంఈఓ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. పి.లక్ష్మి, పద్మ, సత్యావతి, సంధ్య, సూరమ్మ, మంగమ్మ, వెంకటమ్మ, గంగమ్మ, జయమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్‌రన్మియా, ఏజెన్సీ యూనియన్ నాయకులు శాంతాకుమారి, ధనమ్మ, సాలమ్మ, లచ్చిరామ్, పుష్ప, లత, రాజ్యలక్ష్మి, పద్మ, జానిబేగం, మైబూబీ, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వినతి

మునగాల : మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర నాయకురాలు చెరుకు ఏకలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికులు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల నాయకురాళ్లు బచ్చలకూర మంగమ్మ, ధనలక్ష్మి, మణెమ్మ, సరోజన, స్వప్న, అరుణ, నాగమ్మ, లింగమ్మ, చంద్రమ్మ, సైదమ్మ, ధనమ్మ, రంగమ్మ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల దాతృత్వం అభినందనీయం



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1989- 90 పదవ తరగతి విద్యార్థులు మంగళవారం ఆ పాఠశాల విద్యార్థులకు రూ.10 వేల విలువ గల నోటు పుస్తకాలను అందజేశారు. అదేవిధంగా పాఠశాల పూర్వ విద్యార్థిని దాసరి నవ్యశ్రీ తన తాత వాసికర్ల సీతయ్య జ్ఞాపకార్థం రూ.10 వేల విలువ గల సీసీ కెమెరాలను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం బట్టు మధు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల దాతృత్వం అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంటకరత్నం, శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, రాము, లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయ సంఘం నాయకులు అనీల్‌కుమార్, సైదులునాయక్, వెంకటేశ్వర్‌రావు, కృష్ణయ్య ప్రధానోపాధ్యాయురాలు కట్టా మాధవి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ గ్రంథాలయంగా మారుస్తా

చిలుకూరు: ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి చిలుకూరు గ్రంథాలయాన్ని డిజిటల్‌గా మార్చేందుకు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కేవీ సీతారామశాస్త్రి తెలిపారు. చిలుకూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనాన్ని మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. జిల్లాలోనే చిలుకూరు గ్రంథాలయం ఆదర్శం అని పేర్కొన్నారు. గ్రంథాలయ నిర్మాణానికి నిధులు మంజురు చేయాలని కోరుతూ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు వినతి పత్రం అందజేశారు. జిల్లా గ్రంథాలయం సంస్థ అధికారులు ఎమ్‌వీ రంగారావు, ఎమ్ఎస్ శ్రావణ్‌కుమార్, అభివృద్ధి క మిటీ చైర్మన్, కార్యదర్శి అంబాల వెంకటి, పిల్లుట్ల కృష్ణయ్య, దొడ్డా సురేష్‌బాబు, కస్తూరి నర్స య్య, అలసకాని జనార్దన్, సరవయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



చేప పిల్లలు పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

హుజూర్‌నగర్‌రూరల్ : మత్స్యకారుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి అన్నారు. మంగళవారం వేపలసింగారంలో గల ఊరచెరువులో ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డితో కలిసి ఆమె 15 వేల చేపల పిల్లలను వదిలారు. మత్స్యకార సొసైటీ చైర్మన్ పోకల కృష్ణ, వీరయ్య, ఉప్పలయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలి

- అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు



జెండా ఊపి వాహనాన్ని ప్రారంభిస్తున్న అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు

హుజూర్‌నగర్ : ప్రతిఒక్కరూ ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు అన్నారు. ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఈవీఎంలను ఏర్పాటు చేసిన వాహనాన్ని మంగళవారం హుజూర్‌నగర్‌లో జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి నియోజకవర్గంలో రెండు వాహనాలను ఏర్పాటు చెసినట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో హుజూర్ నగర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో ఒక ఈవీఎం అవగాహన సెంటర్ ఏర్పాటు చెసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ, ఎన్నికల, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్ : మున్సిపల్ లేఅవుట్లను కాపాడాలని, అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కౌన్సిలర్లు జక్కుల వీరయ్య కోతి సంపత్‌రెడ్డిలు అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయానికి అడిషనల్ కలెక్టర్ వచ్చిన విషయం తెలుసుకుని కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. లేఅవుట్ల విషయంలో జరుగుతున్న అక్రమాలను అడిషనల్ కలెక్టర్‌కు వారు వివరించారు. తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. అ నంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లును అ డ్డుకొని నిరసన తెలపడంతో ఆయన వెంటనే అక్రమ వెంచర్ల హద్దు రాళ్ల తొలగింపు చర్యలు చేపట్టారు.

ప్రకృతిని పూజించడమే సీత్లా పండుగ



బాలాజీనగర్‌లో సీత్లా పండుగలో బోనంతో మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష

కోదాడఅర్బన్ : ప్రకృతిని పూజించడమే సీత్లా పండుగ అని, గిరిజన యువతులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటారని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ అన్నారు. పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో గిరిజనులు మంగళవారం సీత్లా భవానీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై గిరిజన యువతులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రమణనాయక్, కొల స్వామినాయక్, ఆర్పీ దుర్గా, భూక్యా కోట్యానాయక్, బాబురావు, చంద్రశేఖర్, రాజునాయక్, కవిత, సోనియా, హరీరాం, గిరిజన యువతులు, మహిళలు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి



కోదాడరూరల్ : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న జీపీ కార్మికులు



గరిడేపల్లిలో పారిశుద్ధ్య కార్మికులకు బియ్యం అందజేస్తున్న ఓజో ఫౌండేషన్ సభ్యులు

హుజూర్‌నగర్ : గ్రామపంచాయతీలలో మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు పి.హుస్సేన్ అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఆర్డీఓ కార్యాలయం వద్ద అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతీ వర్కర్ల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : పారిశుద్ధ్య కార్మికులకు నెలకు రూ.19 వేల వేతనం ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్న జీపీ కార్మికులకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రమేష్, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆరో రోజుకు చేరుకుంది. మంగళవారం వారు ఎంపీడీఓ కార్యాలయం నుంచి రంగా థియేటర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అంజేజేసి నిరసన వ్యక్తం చేశారు.

చిలుకూరు : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హరిజనవాడ దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. జీపీ కార్మికుల సమ్మెకు సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు. జీపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కట్టెకోల శ్రీనివాస్‌రావు, కార్మికులు వెంకటేశ్వర్లు, ఉపేందర్, తిరపయ్య, నాగేశ్వరరావు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

మునగాల : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం కోరారు. మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం జీపీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. జీపీ కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గుర్వమ్మ, మండల శాఖ అధ్యక్షుడు వాసిమేకల వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఎం.వెంకన్న, పి.నర్సయ్య, డి.రవి, పరుషరాములు, ముత్తయ్య, సైదులు, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోతె : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎస్‌యూఐ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు గుండాల నవీన్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. మాజీ జెడ్పీటీసీ మాత్య నాయక్, ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి శేఖర్, కాంగ్రెస్ మండల నాయకుడు సామ వెంకటరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంజీవ్, ఈదయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కార్మికులకు రూ.60 వేల వేతనం చెల్లించాలి

గరిడేపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.60 వేలు చెల్లించాలని బీఎస్పీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బీఎస్పీ తరఫున మద్దతు తెలిపి మాట్లాడారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రామస్వామి, సైదాబాబు కార్మికులు ఉన్నారు.

మఠంపల్లి : గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం స్థానిక మండల పరిషత్ ఎదుట ఆరుబయట భోజనాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఎస్‌డీ.రన్మియా, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటి రవి, ఎం.మైసయ్య, దేవదానం తదితరులు ఉన్నారు.

నడిగూడెం : గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు నేలమర్రి శ్యామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్‌కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ వర్కర్ల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. పార్టీ కోదాడ నియోజవర్గ నాయకులు పాతకొట్ల శ్రీనివాస్, సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, సీపీఎం మండల కార్యదర్శి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మునగాలలో జీపీ కార్మికుల సమ్మెకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకుడు పందిరి నాగిరెడ్డి సంఘీభావం తెలిపారు. ఎంఎస్ విద్యాసంస్థల సీఈఓ ఎస్ఎస్‌రావు, బారి వెంకన్న, కార్మిక సంఘం నాయకులు బండారు గుర్వమ్మ, ఎల్.నాగార్జున, తిరపయ్య పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మంగళవారం ఓజో ఫౌండేషన్ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు రెండు క్వింటాల బియ్యం, 20 కేజీల పప్పు అందించారు. ఓజో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రానివియా, వేణు, రామాజింగ్, నాగులు మీరా, రవి నాయక్, సుధాకర్, సైదులు, కార్మికులు ఉన్నారు.

వంటావార్పుకు బియ్యం అందజేత

మఠంపల్లి : పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుకూల ధోరణితో వెంటనే పరిష్కరించాలని ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న కోరారు. మంగళవారం ఆయన మఠంపల్లిలోని మండల పరిషత్ ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న పంచాయతీ సిబ్బందికి ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు అందించిన క్వింటా బియ్యం, 20 కేజీల కందిపప్పును వంటా వార్పుకు అందజేసి సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ రన్మియా, ఓజో సభ్యులు వేణుయాదవ్, రామాంజిగౌడ్, నాగుల్‌మిరా, సుధాకర్ తదితరులు ఉన్నారు.

పంచాయతీ ట్రాక్టర్ అడ్డగింత

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేయనీయబోమని పంచాయతీ కార్మికుల సంఘం మండల ఉపాధ్యక్షుడు కొండల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వేపలసింగారంలో కూలీల ద్వారా చెత్తను సేకరించి తరలిస్తున్న జీపీ ట్రాక్టర్‌ను పంచాయతీ కార్మికులు అడ్డుకున్నారు. జీపీ కార్మికులు యల్లమ్మ తదితరులు ఉన్నారు.

మేళ్లచెరువు : గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె మంగళవారం ఆరవ రోజు కొనసాగింది. కార్మిక సంఘం నాయకులు తమ సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. అనంతరం కార్మికులకు ఎంపీపీ పద్మ సైదేశ్వరరావు అన్నదానం చేశారు. గోవింద రెడ్డి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు, వెంకటేశ్వర్లు, భగవాన్ పాల్గొన్నారు.

రేపటి నుంచి యోగా తరగతులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని వాసవీ భవన్‌లో ఈనెల 13 నుంచి యోగా తరగతులు ప్రారంభిస్తున్నట్లు యోగా మాస్టర్ తమ్మర నర్సింహారెడ్డి మంగళవారం తెలిపారు. యోగాపై ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

నేరేడుచర్ల : వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటీవ్ వైస్ ప్రెసిడెంట్ రవీచంద్రన్- చిత్ర పెళ్లిరోజు సందర్భంగా వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాలిటీలోని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. వాసవీ, వనితా క్లబ్‌ల అధ్యక్షులు శ్రీలత, లక్ష్మణ్, సభ్యులు అరుణ, కోటేశ్వర్‌రావు, సంధ్య, భాగ్యలక్ష్మి, శ్రీను, పరమేశం, పుల్లయ్య, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు..

గరిడేపల్లి : మండలంలోని అబ్బిరెడ్డిగూడెంలో గల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఎస్‌కే రంజాన్ దంపతులు మంగళవారం బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యలక సైదిరెడ్డి, ఉపాధ్యాయులు శేఖర్, రాంబాబు, స్థానికులు యాకుబ్, దావాజీ ఉన్నారు.

రేపు రావిపహాడ్‌లో రచ్చబండ

మోతె : మండల పరిధిలోని రావిపహాడ్‌లో గురువారం తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలపై ప్రజలు ఎలాంటి మార్పు కోరుతున్నారనే అంశంపై రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ పౌర స్పందన వేదిక సూర్యాపేట నియోజకవర్గ ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడు జె.నర్సింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పౌరస్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, ఉపాధ్యాయ ఎంఎల్‌సీ అలుగుబెల్లి నర్సింహారెడ్డి హాజరవుతారన్నారు.

సంక్షిప్త సమాచారం

15న సర్వసభ్య సమావేశం

గరిడేపల్లి : గరిడేపల్లి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 15వ తేదీన ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కన్మంతరెడ్డి వనజ మంగళవారం విలేకరులకు తెలిపారు. సభ్యులు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

చిలుకూరు : విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉపేంద్ర అన్నారు. మంగళవారం బేతవోలు, చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఖండన

హుజూర్‌నగర్ : ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్యాల అమర్‌నాథ్ రెడ్డి, బెల్లంకొండ అమర్‌గౌడ్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని రైతులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

మఠంపల్లి : ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ కోరారు. తొమ్మిదవ విడత హరిత హారంలో భాగంగా మంగళవారం ఆమె మండలంలోని పెదవీడు, చౌటపల్లి, బక్కమంతులగూడెం, తదితర గ్రామాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, ఏపీఓ ఉమాదేవి, సర్పంచ్‌లు సయ్యద్ బీబీకుతుబ్, క్రిష్ణవేణినరేష్, బేత విజయకుమారీవెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, లక్ష్మణ్‌నాయక్, కవిత, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు ప్రారంభం

నేరేడుచర్ల : విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనీల్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని సోమారం ప్రాథమిక పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ నేరేడుచర్ల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సైదులునాయక్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.కృష్ణయ్య, అక్కయ్య, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

నేరేడుచర్ల : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మంగళవారం కోరారు.

18న ఓపీఎస్ సాధన సంకల్ప యాత్ర

కోదాడ : ఓపీఎస్ సాధన కోసం ఈ నెల 18న కోదాడలో జరిగే సంకల్ప సాధన యాత్రను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు కోరారు. మంగళవారం కోదాడ ఆర్డీఓ కార్యాలయం ముందు సంకల్ప యాత్ర పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. జానకిరామిరెడ్డి, శ్వేత, రాధిక, పులి శ్రీనివాస్, వెంకట నగేష్, శ్రీనివాస్, ఏడుకొండలు ఉన్నారు.